ధర్మాంతరం

(శివ పేజీ తరువాయి)

ఈ భామిని వాల్మీకి కల్పిత నాయకా! నీవూ నా మూర్తి కాదుకదా! దేవా! నన్ను పరీక్షిస్తున్నావా? నా సిద్ధాన్తం నీయదీనం. నేను యేది చేసినా నీ కారకత్వమే! నన్ను కృపాకటాక్షమున వీక్షించవా స్వామీ!"

యని గురువేవుని ధ్యానించుకుని యథాస్థానం చేరినాడు.

అరణ్యము గడిచినది. మలయానిలం మందమందంగా వీస్తోంది. ఎక్కడో తేనె కుక్కుటరవం. ఆతడు తన సర్వేంద్రియాలను స్వాధీనం చేసుకొన ప్రయత్నిస్తూ సరునారు.

లోపలనుంచి ఆ అతిథి నిగిడించు నూర్పుల గాడ్పులు, కంకణజణజణధ్వనులు, నేపురశబ్దాలు కించిత్ కలకలారావమూ, కాలి అందెల గజలారావమూ అతని కోరికలకు తాళం వేయుచున్నట్లు ఉలపలనంగా వినిపించినాయి. తనని ఒళ్ళు నిమిత్తం పొందింది. నరాలలో రక్తప్రవాహం ప్రవహించింది. యౌవనం ఒక్కసారిగా ఉప్పెనలా ఎగసింది. శరీరం కంపించింది. ఊర్పులు వడిపడిగా వెడలుతున్నాయి. మదనజిత ముఖనుడై యేదో రాసకార్యంలో ప్రవేశించుచుంకించాడు. అవేశంలో పుష్పోత్పన్నసిలె తన నెలవు వీడి మొక్కద్వారగుండా ఆమెను చేరాడు.

శాంతం గభీరత ప్రత తత్పరత ఉట్టిపడే ఆముఖంలో విషయవాంఛ సర్వమేను పటలి విశృంఖలంగా విహరిస్తోంది. ఆచెట్టారా ప్రజ్వరింపబడిన జ్వాల ఒక మహాజ్వాలయై జ్వలద్దీప్తి కాశిఖయై ఆతణ్ణి ఆవరించింది. ఆతని శరీర మొక ఉష్ణరక్తప్రవాహమయ్యింది. ఆ నిలిడావేశ మతణ్ణి మోహావరణాణ్ణి చేసింది — తాంత్రోద్భవం.

ఆర్ద్ర విశాసనయాన ఒంటరియై నిద్రనటించు, అర్ధిదాపతిని చూశాడు. ఆమె అతని ప్రవేశం గమనించింది.

ఆమె పరుండినది మొదలుగా వాసకుజ్జికయై, అకు అల్ల లాడినా, పట్టి కదలినా ఆతని ఆగమనాన్ని శంకిస్తోంది. తనచకితనయనాలతో తనతో ఆతనినయనాన్ని రచిస్తోంది.

ఆశించి, ఆశించిన ప్రియువయస్యాగమనం అనన్యమైంది. ఆమె హృదయంలో ఆనందం లజ్జ భయం విచారం ఇన్ని సత్వం సాంకర్యంచెంది నేత్రాలు ఆనంద్రాశ్రుమిశ్రితాలైనవి. ఒక అద్భుత దివ్య శుభ్రనమయం అనన్యమైంది. ఆలేమ శ్రేష్ఠాయువు పర్యంతమ్ము లుప్పొంగినవి. శరీరం భయావేశాలతో పులకితమై రోమాంచితమైనది.

ధిరుచెమట లలమినవి. కపోలములు పాటలములైనవి. ఆ యువిద అట్లే యథాతథముగా ఆవేశమును అరచేత పట్టుకుని, నిద్రను అభినయించుచున్నది ... ఆమె ముఖాన్ని చూచాడు.

అది సంపుల్ల మల్లికా దామవలె స్వచ్ఛమై యున్నది. రేగిన ముంగురులు, వికసకర భూరములో తురిమిన మల్లికలు సౌరభమును వెదజల్లుతున్నాయి. ప్రస్తోత్తరీయయుగం ఆమె ప్రదివిన నీవీబంధములోనుంచి స్వర్ణకిరణమువలె ప్రకాశము చూచాడు. ఈ హితసుఖదాయకమునై మధురభావాంబుధిని కుదించి నింపుకున్న కనకకలశాలైన ఆ పర్యంకయుగ పాలిండ్లను చూచినంతనే అతని హృదయం మొక్కల్లుడలి, వలె ఉప్పొంగిపోయింది. ఆమె పరిపాటలోష్ఠములోని పాకతేనెలవాకలపై అతని తృష్ణాస్పష్టనయనాలలో చలించే చూపులు తుమ్మెదలై వ్రాలాయి.

ఉన్ముఖమై యున్న ఆమె అరుణాధరాల్ని చుంబనాపేక్షతో, ఆవేశంతో వణకుచు, తన ముఖాన్ని సమీపించేస్తున్నాడు. ఆతనివేడి నిట్టూర్పు ఆమెముఖంపై సోకి వ్యాగతను వెల్లడించింది.

ఆమె లేచి భయభీతురాలై నిల్చింది. లజ్జా సంకోచాలతో నిండిన ఆమెను నిశ్చేష్టుడై